క్లుప్తంగా

ట్రాఫిక్ దిగ్బంధం



సామర్లకోట ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై బారులు తీరిన వాహనాలు

సామర్లకోట: పట్టణంలో ఆదివారం రోజున కూడా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనాలు బారులుతీరాయి. ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి కాకినాడ రోడ్డులో ముత్యాలమ్మ ఆలయం వరకు, కెనాల్ రోడ్డులో సుగర్ ఫ్యాక్టరీ గెస్టుహౌస్ వరకు, పెద్దాపురం ఏడీబీ రోడ్డులో రాక్ సిరామిక్స్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు ఆధ్వర్యంలో సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మధ్యాహ్నం 11 గంటల నుంచి రెండు గంటల వరకు వాహన చోదకులు ట్రాఫిక్ దిగ్బంధంలో చిక్కుకున్నారు.

జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు నాగబాబు ఎంపిక

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): రాజస్థాన్‌లోని ఆళ్వార్‌లో జరిగే 44వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లాలోని సామర్లకోట సమీపంలోని జల్లూరుకు చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారుడు యాతం నాగబాబు ఎంపికయ్యారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి ఆరు నుంచి మూడు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ నెల 14, 15 తేదీలలో కృష్ణా జిల్లా ఎన్టీఆర్ స్పోర్ట్స్ స్టేడియంలో జరిగిన 44వ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో నాగబాబు ప్రతిభను కనబర్చారు. 200, 400, 800 మీటర్ల పరుగులో మూడు బంగారు పతకాలు సాధించారు. జిల్లా వైద్యారోగ్య శాఖలోని మలేరియా విభాగంలో యూనిట్ ఆఫీసర్‌గా నాగబాబు విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన 15 బంగారు, 19 వెండి, 26 కాంస్య పతకాలు సాధించారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శుల నంబర్లు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమీనాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నంబర్లు

కొత్తపల్లి:

అమీనాబాద్-1	7386077149
అమీనాబాద్-2	7780567256
గోర్స	9849656965
ఇసుకపల్లి	9849731604
కొమరగిరి-1	9704528158
కొమరగిరి-2	9502081478
కొండెవరం-1,2	9292353211
అమరవల్లి	9603221139
కొత్తపల్లి	99517307454
కుతుకుడుమిల్లి	7382541185
మూలపేట	8520884631
నాగులపల్లి-1,2	9573988008
పొన్నాడ-1	9182201374
పొన్నాడ-2	8179709758
రమణక్కపేట	9603219368
శ్రీరాంపురం	9603219368
ఉప్పాడ-1	9959218940
ఉప్పాడ-2, 3	7901016867
ఉప్పాడ-4	9866866439
వాకతిప్ప	9533535365
యండలల్లి-1	9398426606
యండపల్లి-2	9573252965

గుంపులుగుంపులుగా..

- విచ్చలవిడిగా కుక్కల స్వైర విహారం
- వాటి సంతతి నివారణకు చర్యలు నిల్
- పట్టణ, మండలాల్లో పెరుగుతున్న వైనం
- భయాందోళనలో ప్రజలు



సామర్లకోట-పెద్దాపురం రోడ్డులో కూరగాయల మార్కెట్ వద్ద కుక్కల గుంపు

సామర్లకోట: పట్టణంలో ఎక్కడపడితే అక్కడ కుక్కలు జనంపై విరుచుకుపడుతున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కుక్కల నుంచి తమకు రక్షణ కల్పించాలని ప్రజలు ఒత్తిడి చేస్తున్నారు. కుక్కలను నిర్మూలించేందుకు కొన్ని సంస్థలు అభ్యంతరం చెబుతుండడంతో, అధికారులు కుక్కల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోలేని పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. సాధారణంగా వీధి కుక్కలు దాడి చేయవని, వాటిని హింసించడం ద్వారా కొంత మేరకు తిరుగుబాటు చేస్తాయని వాదించేవారు లేకపోలేదు. వీధి కుక్కల సంతానోత్పత్తి కారణంగా కేవలం ఆరు నెలల్లో పదిరెట్లు వాటి సంఖ్య పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడపడితే అక్కడ..

పట్టణంలోని కూరగాయల మార్కెట్, సంత మార్కెట్, మెహర్ కాంప్లెక్స్, స్టేషన్ సెంటర్, సత్యనారాయణపురం, కొత్తూరు, గణపతినగరం, అయోధ్య రామపురం, బలుసులపేట, బ్రౌన్‌పేట, పెన్షన్ లైన్లలో కుక్కలు ఎక్కువగా సంచరిస్తున్నాయి. దాంతో నిత్యం ఎక్కడో ఒకచోట కుక్కకాటు కేసులు నమోదవుతూనే ఉన్నాయి. కుక్కలను నివారించకపోతే కుక్కకాట్లతో తమకు ప్రాణాపాయ పరిస్థితులు తప్పవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కకాటుకు గురైతే వెంటనే చికిత్స చేయించుకోకపోతే మృత్యువును కోరి తెచ్చుకున్నట్టే అవుతుందని ఆందోళన చెందుతున్నారు.

వ్యాక్సిన్ తప్పనిసరి

కుక్కకాటు వల్ల వచ్చే రేబిస్ వ్యాధి నుంచి రక్షణకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. ఈ వ్యాక్సిన్ ప్రభుత్వాస్పత్రిలో ఉచితంగా అందజేస్తారు. బయట ఒక డోసు రూ.300 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తారు. కుక్కకాటుకు గురైన వ్యక్తి తప్పనిసరిగా కోర్సు ప్రకారం ఐదు డోసుల్లో వ్యాక్సిన్ వేయించుకోవాలి. దీనికితోడు అనేక జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది.

రకరకాల కుక్కలు గుంపులుగా తిరగడంతో, వాటి కాటుకు గురైన వ్యక్తి వెంటనే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. ఇటీవల కాలంలో కుక్కకాటు రోగులు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఎక్కువగా తరలిరావడంతో, కుక్కకాటు వ్యాక్సిన్‌కు కొరత లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వారానికి సామర్లకోట ఆరోగ్య కేంద్రంలో ఐదు, వేట్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు కుక్కకాటు కేసులు వస్తున్నాయని డాక్టర్లు చెబుతున్నారు. అనేక మంది ఇళ్లలో పెంచుతున్న కుక్కలను కూడా వాటి యజమానులు రోడ్ల మీదకు విడిచి పెడుతున్నారనే విమర్శలున్నాయి. గతంలో లాగే పెంపుడు కుక్కలకు లైసెన్సు బిళ్లలు ఇచ్చి, మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. కుక్కల చెలగాటం ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందని జనం మండిపడుతున్నారు.

అన్ని వార్డుల్లో మితిమీరాయి



ప్రతి వార్డులోను కుక్కలు విపరీతంగా పెరిగిపోయి గుంపులుగా తిరుగుతున్నాయి. గతంలో వేసవి కాలం, ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు వెర్రెక్కిన కుక్కలు పాదచారులపై దాడులు చేసేవి. ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ గుంపులుగా ఉంటూ దాడులు చేస్తున్నాయి. ప్రభుత్వాస్పత్రులకు ఏ సమయంలో వచ్చినా కుక్కకాటు వ్యాక్సిన్ ఇచ్చేలా చూడాలి. పట్టణంలో రోడ్లపై తిరుగుతున్న కుక్కలను మున్సిపాలిటీ స్వాధీనం చేసుకుని, వాటిని ఓ సంరక్షణ ప్రదేశంలో ఉంచాలి.

– **కరణం రాజ్‌కుమార్**, కౌన్సిలర్, సామర్లకోట

కుక్కకాటు కేసులు పెరిగాయి



ఇటీవల కాలంలో కుక్కకాటు కేసులు పెరిగిపోతున్నాయి. రోజుకు ఐదు నుంచి పది కేసులు నమోదు అవుతున్నాయి. దాంతో ఆస్పత్రికి వచ్చిన బడ్జెట్‌లో సగం కుక్కకాటు వ్యాక్సిన్‌కు ఖర్చవుతోంది. కుక్కల సంతతి పెరగకుండా, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ప్రక్రియ ప్రారంభించారు. ఎక్కడ చూసినా కుక్కలు గుంపులుగా పెరిగిపోయాయి. వాటిని ఏం చేయకపోయినా మోటార్ సైకిళ్ల వెంబడి పడుతున్నాయి.

– **డాక్టర్ వై.శ్రీహిమవతి**, పీహెచ్‌సీ, వేట్లపాలెం

గణితావధానికి ఘన సత్కారం



సాయిరామకృష్ణను సత్కరిస్తున్న అకాడమీ సభ్యులు

సామర్లకోట: పట్టణంలోని బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణను ఆదివారం ఘనంగా సత్కరించారు. రామానుజన్ గణిత అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో 35వ గణిత వార్షికోత్సవ సదస్సులో పాల్గొన్న ఆయనను అకాడమీ తరఫున ఘనంగా సత్కరించారు. ఈ వివరాలను ఆయన విలేకర్లకు తెలిపారు. అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కేవీవీ సత్యనారాయణ అధ్యక్షతన గణిత సదస్సు, గణిత పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాయిరామకృష్ణ గణిత భావనలను ఉపయోగించి, సంఖ్యల ప్రాముఖ్యంపై చేసిన ప్రసంగం సభికులను ఆకట్టుకుంది. గత 35 ఏళ్లుగా రామానుజన్ గణిత అకాడమికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా సాయిరామకృష్ణను దుశ్శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సభ్యులు, గణితావధానులు టీఎస్‌వీఎస్ మూర్తి, ఎం నాగార్జున, రవిశంకర్, తాడిశ్రీ, జేవీవీ కార్యదర్శి వి శ్రీరామారావు, రేవతి ఫౌండేషన్ అధినేత బుద్ధా శ్రీనివాసు, సత్తిరాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి వేడుకలు

కిటకిటలాడిన ఆలయాలు



సామర్లకోట పంచారామ క్షేత్రంలోని దత్తాత్రేయ స్వామి

సామర్లకోట: దత్త జయంతి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. స్థానిక పంచారామ క్షేత్రంలో ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ఆలయ అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు, పూలతో అలంకరించారు. ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో దత్త జయంతి వేడుకలు జరిగాయి. ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కంటే బాబు, భక్త సంఘ సభ్యులు బీవీ రమణ, చల్లా సత్తిబాబు, తలుపుల అంజికుమార్, ఆలయ సూపరింటెండెంట్ ఈశ్వరరావు భక్తులకు సేవలందించారు. పూజల అనంతరం ప్రసాద వితరణ చేశారు. స్థానిక స్టేషన్ సెంటర్‌లో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయంలోని దత్తాత్రేయ స్వామివారికి ఆలయ కమిటీ అధ్యక్షుడు అప్పారావు, కార్యదర్శి గండ్రోతుల సత్యనారాయణల ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పారాయణ చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి అమలకంటి శ్రీనివాసరావు స్వామివారికి ప్రసాదం ఏర్పాటు చేశారు. మారుతీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామివారికి పతంజలి శాస్త్రి ఆధ్వర్యంలో లక్ష పత్రి పూజలు, దత్త హోమం నిర్వహించారు. కోట్లమ్మ చెరువు వద్ద వీరాంజనేయ స్వామి ఆలయంలో ఉన్న దత్తాత్రేయస్వామి ఆలయంలోను, పిఠాపురం రోడ్డులో సాయిబాబా ఆలయాలలో ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయంలోను ప్రత్యేక పూజలు జరిగాయి. ఆదివారం దత్తాత్రేయ జయంతి సందర్భంగా ఆయా ఆలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిశాయి.

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేకాలంకరణలో కుమారారామ భీమేశ్వరస్వామి

సామర్లకోట: పవిత్ర పంచారామ క్షేత్రమైన బాలా త్రిపుర సుందరి సమేత కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. పౌర్ణమిని పురస్కరించుకుని ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి కుంకుమార్చనలు జరిగాయి. పిఠాపురంలో దత్తాత్రేయ స్వామి ఆలయానికి వచ్చిన భక్తులు పంచారామ క్షేత్రాన్ని దర్శించుకోవడంతో భక్తుల తాకిడి పెరిగింది. మధ్యాహ్నం భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఉదయం, సాయంత్రం ప్రసాద వితరణ జరిగింది. ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, అల్లకి రాజ్‌గోపాల్‌శర్మ, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్, సన్నిధిరాజు వెంకన్న, అంజిబాబు, భాస్కర్ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు.

నేటి నుంచి ఆలయాల్లో ధనుర్మాసోత్సవాలు



పిఠాపురంలో కుంతీమాధవస్వామి

కొత్తపల్లి: పిఠాపురం పట్టణంలో స్వయంభూ క్షేత్రంగా విరాజిల్లుతున్న రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, కుంతీమాధవ స్వామి ఆలయాల్లో సోమవారం నుంచి ధనుర్మాస వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీల సభ్యులు, అర్చకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 14వ తేదీ వరకూ స్వామివార్లకు విశేష పూజలు, అర్చనలు, అలంకరణలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఆలయంలో గోత్ర నామాలతో సహస్రనామార్చనలు, ప్రత్యేక అలంకరణ ఉంటాయని తెలిపారు.

17 నుంచి ఆధార్ శిబిరాలు

సామర్లకోట: మండలంలో ఈ నెల 17వ తేదీ నుంచి మొబైల్ ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.హిమ మహేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న మాధవపట్నం, ఉండూరు, 18న మాధవపట్నం, వేట్లపాలెం, ఉండూరు, 19న వీకే రాయపురం, అచ్చంపేట, మేడపాడు, 20న పనసపాడు, పీబీ దేవం, నవర, 26న పి.వేమవరం, పీబీ దేవం, గొంచాల, 27న చంద్రంపాలెం, పీబీ దేవం, పవర, 28న వీకే రాయపురం, మేడపాడు, ఉండూరు గ్రామాలలోని సచివాలయాల వద్ద ఆధార్ శిబిరాలు జరుగుతాయని వివరించారు. ఆయా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాండవ్య నారాయణుని గ్రామోత్సవం



సామర్లకోటలో జరుగుతున్న మాండవ్య నారాయణస్వామి గ్రామోత్సవం

సామర్లకోట: పట్టణంలోని అతి పురాతన విష్ణు ఆలయమైన శ్రీదేవి, భూదేవి సమేత మాండవ్య నారాయణస్వామి గ్రామోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ప్రతి నెలా పౌర్ణమిని పురస్కరించుకుని గ్రామోత్సవం జరుగుతుంది. దీనిలో భాగంగా ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవార్లకు కుంకుమ పూజలు జరిగాయి. సాయంత్రం గోదావరి కాలువ కాలిబాట వంతెన, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, సత్యనారాయణపురం, స్టేషన్ సెంటర్, గాంధీచౌక్, చిన్నవీధి, పెద్దవీధి, యార్లగడ్డవారి వీధి, నీలమ్మ చెరువు, మఠం సెంటర్, అయోధ్య రామపురం, కొత్తూరు మీదుగా గ్రామోత్సవం కొనసాగింది.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాక్సర్లు



పిఠాపురంలో ఉత్కంఠ భరితంగా సాగుతున్న బాక్సింగ్ పోటీలు

పిఠాపురం: స్థానిక ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ కళాశాలలో ఆదివారం కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా రగ్బీ అసోసియేషన్ చైర్మన్ రమ్మన్న రాజు, అధ్యక్షుడు నాగేంద్రకుమార్, ఉపాధ్యక్షుడు కేతవరపు కృష్ణ, సోము గోవిందరాజు, ప్రసాద్, చిన్నబ్బాయి ప్రారంభించారు. ఈ పోటీల్లో 35 మంది బాక్సర్లు పాల్గొనగా ఏడుగురు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19, 20 తేదీల్లో రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలను పిఠాపురంలోని ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ కళాశాలలో నిర్వహించనున్నట్టు బాక్సింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మణరావు తెలిపారు. రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పలువురు అభినందించారు.

ప్రణాళికాబద్ధంగా జిల్లా అభివృద్ధి

కాకినాడ రూరల్: కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా జిల్లాను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కొడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తుమ్మల రామస్వామి(బాబు) అన్నారు. కొడా కార్యాలయం వద్ద ఆదివారం ఆయన పదవీ బాధ్యతల స్వీకరణ అనంతరం వీసీ భావన ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు యనమల రామకృష్ణుడు, హరిప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, వనమాడి కొండబాబు, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి, టిడ్కో రాష్ట్ర చైర్మన్ వేములపల్లి అజయ్, రాష్ట్ర పౌర సరఫరాల చైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ, టీడీపీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ తదితరులు హాజరయ్యారు.

కొడా చైర్మన్‌కు స్వాగతం

సామర్లకోట: కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడానికి తుమ్మల బాబు తన స్వగ్రామైన పెద్దాపురం మండలం పులిమేరు నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. జగనన్న కాలనీ మీదుగా స్థానిక స్టేషన్ సెంటర్‌కు చేరుకున్న తుమ్మల బాబుకు అభిమానులు స్వాగతం పలికారు. కబడ్డీ సంఘ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ తదితరులు గజమాలతో సత్కరించారు. సామర్లకోట నుంచి ఆయన ర్యాలీగా కాకినాడకు తరలివెళ్లారు.

నేడు పిఠాపురంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కొత్తపల్లి: పిఠాపురం రథాలపేటలోని అంబేడ్కర్ మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాలులో సోమవారం నియోజకవర్గస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కనకారావు ఆదివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందజేయవచ్చని తెలిపారు.

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

అమరజీవి జీవితం ఆదర్శప్రాయం

పెద్దాపురం: ప్రతి ఒక్కరికీ అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆదివారం వైఎస్సార్ సీపీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆత్మత్యాగం చేసిన విధానం స్ఫూర్తిదాయకమని పట్టణ సీనియర్ కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి అధ్యక్షత వహించారు. రాజశేఖర్ మాట్లాడుతూ, అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి, డీఈ ప్రకాశరావు, ఏఈ జీవప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సభ జరిగింది. ఆర్డీఓ శ్రీరమణి, కార్యాలయ సిబ్బంది ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ, శ్రీరాములు సేవలు ఎనలేనివన్నారు. కార్యాలయ డీటీ భానుకుమార్, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీలలిత ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈఓపీఆర్డీ రమణ, కార్యాలయ ఏఓ సత్యనారాయణమూర్తి, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

సామర్లకోట: తెలుగు రాష్ట్రాలు ఉన్నంత వరకు అమరజీవిగా పొట్టి శ్రీరాములు ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆమె నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య,, కౌన్సిలర్ స్వయంభారపు వీరభద్రరావు, మాజీ కౌన్సిలర్లు గంగిరెడ్డి కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు నమ్మి వాసు, పెండ్యాల అబ్బు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మఠం సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి టీడీపీ నాయకులు నివాళులర్పించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు.

కొత్తపల్లి: పిఠాపురం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి నిర్వహించారు. మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ వంగా గీత ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు, పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్రానికి, దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. వైఎస్సార్ సీపీ నేతలు గండేపల్లి బాబి, సాయి, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



పిఠాపురంలో పొట్టి శ్రీరాములు, పటేల్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న వంగా గీత, నాయకులు



పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్లు, అధికారులు



సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్ తదితరులు